# ఎకానమీ డ్రైవ్

**ఇందిర & జ్ఞానరత్నం**

మా గృహరాజకీయాల్లో గూడా దేశరాజకీయాల్లో మల్లే ముఠాతత్వం ప్రబలింది కాబోలు ఆరోజు బడ్జెటు చర్చ తీవ్రరూపం దాల్చింది. మా గృహమంత్రి వర్గానికి మావారు ప్రధానమంత్రియే కాకుండా ఆర్థికశాఖనుగూడా తమ దగ్గరే వుంచుకొని ఈయేటి బడ్జటులో ఆక్షేపణకరమైన విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక చర్చ చాల తీవ్రంగా వుందంటే వుండదూ మరి. నామట్టుకు నేను ప్రతిఘటించపక తప్పలేదు. ముఖ్యంగా అందులో ఖర్చులు తగ్గించుకొనే పాంశంమీద నేను నా అసంతృప్తిని తెలియపర్చక వుండలేకపోయాను. మా ఆర్థికనిపుణులూ వారు పట్టిన భల్లూకపు పట్టు విడిచేటట్టులేరు. ఇదంతా చాలా రభస తెస్తుందని చప్పున గ్రహించిన మా అత్తగారు మావారు ఛేర్మనుగాను, నేనూ, మా అత్తా మెంబర్లగాను ఒక సెలెక్టు కమిటీ ఏర్పాటు చేయాల్సినట్టుగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మేమూ చేసేదేమీ లేక అందుకు ఓటుచేయక తప్పిందిగాదు. ఈ తీర్మానికి వ్యతిరేకంగా మా ఇంట్లో ఓటు చేయడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు.

సెలెక్టుకమిటీ సిఫార్సులనుకూడా మా అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి వూరకుంది. ఇంకేముంది? ఛేర్మనుగారు సూచించినట్టుగా మాఇంట్లో కాఫీపొయ్యి చల్లార్చాలి. కాఫీ అంటే నేను అమృతప్రాయంగా ఆదరించినా, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు కట్టుబడిన నేను ఈ కొత్త ప్రతిపాదనకు ఎలాగో వోలాగు ఒప్పుకోక తప్పలేదు. ఈ విషయంలో నా త్యాగబుద్ధిని నేను కొనియాడుకొని చప్పట్లు తట్టే వాళ్లు ఎవరూ లేకపోగా......వూరకున్నాను. ఇంక రెండో సూచనకూడా, నేను సూచించినట్టుగా మావారు సిగరెట్ల మీద డబ్బు తగలెయ్యడం మానాలి. సిగరెట్లపిచ్చిలో మావారు అగ్రశ్రేణికి చెందిన వారయ్యు నాలాగే త్యాగబుద్ధితో అందుకు ఒప్పుకున్నారు. మా అసెంబ్లీ ప్రెసిడెంటుగారైన మా ముసలిముత్తవ్వ మాకు *Oath* అడ్మినిస్టరు చేసింది. ఈ రెండు సూచనలను మేము హృదయపూర్వకంగా అమలు పెడుతామని ప్రమాణంచేశాము. మా దంపతులిద్దరికీ ప్రమాణాలమీద పిచ్చినమ్మకం. ఇహ చచ్చినట్లు మేము మా బాధలు పడాలి. ఒకరిమొహాలు ఒకరు చూచాము. 'సరోజా!' అన్నట్లుగా మావారూ, 'ఏమండీ' అన్నట్లుగా నేనూ, ఒకరి నొకరు మౌనంగా పరామర్శించుకొని అసెంబ్లీని వాయిదా వేసుకున్నాము.

ఆరోజే ఏప్రెల్ 1వ తేది. బడ్జటు అమలులోకొచ్చేసింది. మామూలు ప్రకారం వుదయమే వేకువతో నిద్రలేచి కుంపటి రాజేశాను. నీళ్ళు తెర్లబెట్టాను. తీరా కాఫీపొడి లోటాలో వేసుకునే టప్పటికి మా గృహ పోలీసు హాజరు. మావారు గుడ్లెర్రజేశారు. కాఫీపొడి మురికి గుంటలో పారబోశారు. కోపంలో ఎంత పనైనా చేస్తారు. క్షమాపణ వేడుకున్నాను. సివియర్ వార్నింగుతో నన్ను లెట్ ఆఫ్ చేశారు. ఆ రోజంతా పాడు తలనొప్పితో బాధపడ్డాను. అన్నం అసలు సయించనే లేదు. సాయంత్రం అయ్యేటప్పటికి ఒళ్ళంతా నొప్పులు...చలి...జ్వరమూ... దుప్పటికప్పుకొని పరున్నాను. నా ఒళ్లు నాస్వాధీనంలో లేదు. పిచ్చి పిచ్చిగా వాగుతున్నాను.

తలుపు చప్పుడైతే తిరిగి చూశాను. ఇదేమిటి? మా వారు అలా ముఖంలో కళ లేకుండా తూలిపోతున్నారు. 'అబ్బా' అని తలబాదుకుంటూ ఈజీ ఛైరులో వాలిపోయారు. చేసుకున్న భర్త అలావుంటే భారతనారీమణి ఎలావాపోతుందో మీకు తెలీదూ?

మెల్లగా లేచి వారి పాదాల ముందు పడ్డాను. వారు రెండు చేతుల్తో లేవనెత్తారు. ఆ చేతుల్లో వేడి చూచి వారు గాభరాపడ్డారు "ఇదేమిటి, సరోజా... ఎప్పటినించి నీకు జ్వరం...చెప్పావు కాదే" ఆతృతతో అడిగారు.

"మధ్యాహ్నం నించి"

"డాక్టరును పిలవనా?"

"ఇది జబ్బయితే కదా?"

"మరి..."

"..... .........."

"ఏమిటి మాట్లాడవు?"

"బ...డ్జ...టు"

నాలోని బాధ అర్థం చేసికొన్నారు కాబోలు.

"మరి కాఫి లేక..."

తలవంచుకున్నాను.

మావారు ఫక్కున నవ్వారు.

"పోనీలే...సరోజా...సప్లిమెంటరీ బడ్జెటు ప్రవేశ పెడదాంలే...నీ ఆరోగ్యంకంటేనా?"

ఇలా అంటూనే స్పృహ తప్పి పడిపోయారు. కొస్త ముఖాన్ని చన్నీళ్లు చల్లేక తేరుకున్నారు.

"ఇదేమిటండీ...ఇందాక తలనొప్పి అన్నారు...ఇప్పుడిలా పడిపోయారు... ఒరేయ్ మునుస్వామీ...ఇలారా"

"అలాంటిదేమీ చేయకు సరోజా... నాకు ఒంట్లో జబ్బుంటేగా!" నా వైపు అదోలా చూచారు.

"మరి......"

"..............."

"సి...గ...రె...ట్టు" ఇంతలో మునుస్వామి వచ్చాడు ఏమనుకున్నారో ఏమో! మునుస్వామిని దగ్గరికి పిలిచి చేతిలో అయిదురూపాయలనోటు పెట్టారు.

"నీవు బజారుకెళ్లి కాఫీపొడీ, సిగరెట్లూ పట్టుకరా" మునుస్వామి వెళ్లిపోయాడు.


నేనే స్వాస్థ్య అంటే
బిడ్డలకొచ్చేఅనాస్రపిట్ట
రూపుల్ని అంతర్థానందేస్తా
పెద్దలకొచ్చేపరిణామసూలల్ని
పరుగెత్తిస్తా (నేనుకావాలంటే)
తోలేటి ఆంజనేయులు & సన్స్
మారుటేరు, ప.గో.జిల్లా

# పోలింగుడ్యూటీ

ఆచార్యులవారు చెయ్యివిరిగిన కుర్చీలో కూర్చొని తన తరగతికి సహారా యెడారిని గురించి పాఠం చెపుతున్నాడు. కాని అతని మనసేమీ బాగాలేదు. ఏదో తెలియని బాధ అతని కంఠాన్ని నొక్కినట్టు ఫీలుగావటం-ఆటోమాటిక్‌గా అతని వాక్ ప్రవాహం ఆగిపోవటం జరుగుతూ వుంది. పంతులుగారు అన్యమనస్కులుగావటంతోటి పిల్లలు వొకరినొకరు గిల్లుకుంటూ - తోసుకుంటూ అల్లరి ప్రారంభించారు. కాని ఆచార్యులవారు ఈ బడి హద్దులు దాటి చాలా దూరం వెళ్లాడు.

## శ్రీ పండితారాధ్యుల పరంధామయ్య

"నా జీవితం కూడా ఈ ఎడారిమాదిరిగానే వుంది. సహారాలో ఒయసిస్సులన్నా వున్నయి. కాని నా జీవితంలో సుఖపడ్డ సమయం వకటి కూడా లేదు. మూలేనక్కపై తాటికాయ పడ్డట్టు యీ పోలింగు డ్యూటి వకటి - తాను కొంప దగ్గరుంటేనే ఈ కష్టపు రోజుల్లో గడవటం అంతంత మాత్రంగా వుంది. ఏంచేస్తాం - పోవాలి ఎలెక్షను. అర్జెంటు అని వుండెనే. పోయి తీరాలి. సాయింత్రంలోగా ఎక్కడన్నా బియ్యపు నూకలు సంపాదించాలి. సరే! ఏలాగో సంపాదిస్తాం. చార్జికి డబ్బులెట్లా! ఏలాగో చార్జి డబ్బులు సంపాదించినా అక్కడెవరు ధర్మతిండి పెడతారు. తిండికి చావాల్సిందేనా! పోలింగు డ్యూటికి పోవాలంటే కనీసం పదిరూపాయలన్నా వుండాలి. కాని తన చేతిలో పదిదమ్మిడీలు కూడా లేవు. ఎవరి నడుగుదాం ఎవరిస్తారు." ఆచార్యులవారు క్రుంగిపోయారు. నీరసంతో కుర్చీయొక్క విరిగిన చేతిపై తన శరీరభారాన్ని కొంచెం వేస్తూ వెనక్కి జేరగిలబడ్డాడు. మరుక్షణంలో కుర్చి చేయిపీడి క్రిందబడటం - క్రిందబడే వూపును తాను తట్టుకోటం - వక్కసారే జరిగాయి. దాంతో తాను తన క్లాసులో తన కుర్చీలో వున్నట్లు - పిల్లలు గలభా చేస్తున్నట్లు ఒక్క త్రుటిలో ఆచార్యులవారు గ్రహించగలిగారు. అతనికి ముచ్చెమటలు పోసినై. తనపై - యెప్పుడూ చాడీలు చెప్పే గురవయ్య హెచ్ - యమ్ దగ్గిరికి పోయి వుండడుగదా! ధూత్ అంటూ కుర్చీలోనుంచి యెగిరి బెత్తాన్ని ఝళిపిస్తూ - గగ్గయ్యపోజ్‌లో పిల్లలపైకి పోయాడు. పంతులుగారు వున్నట్లుండి ఉగ్రనరసింహావతారాన్ని దాల్చటం పిల్లలకు కించిత్తు భయాన్నే కలిగించినా - అంతో యింతో వింతనుకూడా సృష్టించింది. "వెధవల్లారా నేనుండగానే అల్లరి"- "వీడు గిల్లాడు సార్' - "వీడు మొట్టాడు సార్." మరల గలభా - "ఛట్ - నోరుమూయండి. పలకలు తీసుకొని - సహారా యెడారిని గురించి పదిమాటలు వ్రాయండి - ఊ- తీసుకోండి - క్విక్."

"పలకలమీదనా? పుస్తకాలమీదనా సార్?"

"సహారా అంటే ఒంటెనుగురించి గదా సార్?"

"సైలెన్స్ - పుత్తవెధవలు నోరుమూసుకొని వ్రాయండి - సహారా యెడారిఅంటే యేమనుకున్నారు? ఒక పెద్ద యిసుక మైదానము - చెట్టు - చేమా - నీరూ - పత్తులూ - యెక్కడా వుండవ్. అక్కడక్కడా ఒయసిస్సులుంటాయ్. కొంతమంది గుడారాల్లో అక్కడే కాపుర ముంటారు. మనం తినే ఖర్జూరం అక్కడ పండుతుంది. ఒంటెలమీద ప్రయాణం ముదరైన విషయాలు వ్రాయండి. ఊ- త్వరగా -"

పంతులుగారు కుర్చీని మరమ్మతుచేసి కూర్చొని మరల తన ఆలోచనలలో మునిగిపోయారు. ఇంతలో బెల్ అయింది. ఆచార్యులవారు కూడా మెల్లగాని యింటికి బయలుదేరారు. దారిలో వారి కింకొక సందేహం వొచ్చింది. పోలింగ్ డ్యూటీకి వెళ్లేటప్పుడు కొంచెం శుభ్రమైన బట్టలు వేసుకొని వెళ్లాలి. చాకలివాడు తెచ్చాడో లేదో? లేకుంటే యీ జీర్ణవస్త్రధారణే శరణ్యమా! ఆచార్యులవారు తన దుస్తులవైపు దీనంగా చూచుకొని ఒక నిట్టూర్పు విడిచాడు. వీధి అంచునే - మొండిగోడల ప్రక్కగా - కాళ్ళీడ్చుకుంటూ యిల్లు చేరాడు.

పంచలో కుక్కిమంచం. ఆచార్యులవారు గోడకు తలానించి, యీజీచెయిర్ వాటంలో పడుకున్నాడు - దాహం వేసినట్టుంది. ఇంట్లోకి పోయే వోపిక లేదు. భార్యను కేకవేశాడు——"ఏయ్! యెక్కడున్నావ్ - మంచినీళ్లు కావాలి" లోపల పిల్లల యేడ్పులు - కామేశ్వరి కసురుకోవటం - ఆచార్యులవారికి వినపడుతుంది

---

అయిదు నిమిషాల్లో మా క్యాబినెట్టు అత్యవసర సమావేశంలో ఈ *Issue* మీద రాజీనామా ఇచ్చింది. మళ్లీ అప్పటికప్పుడే ఎన్నికలు జరిగాయి. కాఫీ కలవాటుపడ్డ జీవాలు, పొగకుపడిచచ్చే జీవాలు మా గృహప్రాంగణంలో వుండడంచేత, మా క్యాబినెటు మెంబర్లు ఇదివరకున్న ఎక్కువ మెజారిటీతో *Return* అయ్యారు.

ఇంతలో మునుస్వామి తిరిగొచ్చాడు. ఆర్థిక మంత్రిగారి గౌరవార్థం ఒక విందు ఏర్పాటుచేసుకున్నాము. "ప్రజాస్వామ్యానికి జై"అనే కేకలు మిన్నుముట్టాయి...

ఏమిటే నీకేకలు అని మావారు నాపలకరింపులు విని కాబోలు అడుగుతుంటే నేనేమి సమాధానం చెప్పేది మీరే చెప్పండి.? ★


